సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

కెవిపిఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు దడాల సుబ్బారావు

నూతన కమిటీ సభ్యులతో కెవిపిఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి -విజయపురం, నగరి: నగరి మున్సిపల్ పరిధిలోని దళితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కెవిపిఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు దడాల సుబ్బారావు పేర్కొన్నారు. నగరి మున్సిపాల్టీ పరిధిలో [illegible] దళితవాడలో శుక్రవారం యువకులతో కలిసి కుల వ్యవస్థ వ్యతిరేక పోరాట కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దడాల సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర వ్యాప్తంగా వున్న దళితుల సమస్యలు వివరించారు. భూములు ఇతరుల [illegible] అత్యధికంగా యువకులు తెలిపారు. ఎస్సీ కాలనీలోని అంగన్వాడి సెంటర్ వేరే చోట ఎందుకు ఏర్పాటు చేశారు? అని ప్రశ్నించారు. ఎక్కడి వారికి అక్కడే అనుకూలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లైబ్రరీకి స్థలం కేటాయించి గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఐక్యంగా సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం చేయడానికి సిద్ధంగా వున్నామన్నారు. నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వాడ గంగరాజు, వెంకటేష్, తంగరాజు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నగరి స్థానిక కెవిపిఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా [illegible] ప్రధాన కార్యదర్శిగా [illegible] సందీప్ ఉపాధ్యక్షులు ఇద్దరు, సహాయ కార్యదర్శులుగా ఇద్దరు కమిటీ సభ్యులు 15 మందిని ఎన్నుకున్నారు.

ఆడ పిల్లలను అన్ని విధాలా ప్రోత్సహిద్దాం..

గుడిపాలలో

ప్రజాశక్తి- గుడిపాల: ఆడపిల్లలను అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించాలని బొమ్మ సముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ్ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ బాలికలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆడపిల్లలను సంరక్షించుకుని వారి అభివృద్ధికి అన్ని విధాలా ప్రోత్సహించేందుకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో

వెదురుకుప్పంలో

ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపరువైజర్లు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెదురుకుప్పంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి అన్నపూర్ణ శారద బాలికల అభ్యున్నతికి ప్రాధాన్యమివ్వాలని విద్యార్థులకు సూచించారు. బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం అత్యవసరం అని, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం ద్వారా సమాజాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా

చౌడేపల్లిలో

బాలికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. బాల్య వివాహాలు, సమస్యలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బిఎల్‌పి లత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి మంగళ గౌరీ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పి వెంకటేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చౌడేపల్లి: మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్లలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సూపరువైజర్ సులోచన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ మాట్లాడుతూ బాలికలు చక్కగా చదువుకుంటే భవిష్యత్తు ఆనందదాయకంగా ఉంటుందన్నారు. బాలికలపై జరిగే అత్యాచారాలు భేటీ బచావో భేటీ బడావో

బైరెడ్డిపల్లిలో

గురించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల కలిగే సమస్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు పద్మావతి అంగన్‌వాడీ కార్యకర్త, చంద్రావతి, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ పరిధిలోని బాలికలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: జాతీయ బాలికల దినోత్సవాన్ని డాక్టర్ అరుణకుమార్ డాక్టర్ విజయచంద్ర ఆదేశాల మేరకు బైరెడ్డిపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, తీర్థం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో అంటూ బాగా చదువుకుని సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు బాల్య వివాహాల వల్ల మాత శిశు మరణాలు అధికమయ్యే ప్రమాదం వుందని, లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. స్వీయ రక్షణకు కరాటే టైక్వాండో నేర్చుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. మాన సికంగా శారీరకంగా పాజిటివ్ దృక్పథంతో

సోమలలో

ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌహర్ సుల్తానా, కీర్తన, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా విద్యార్థినులు, వైద్యులు పాల్గొన్నారు.

సోమల: నేటి సమాజంలో బాలికలు గుండె నిబ్బరాన్ని మనోధైర్యాన్ని కలిగి ఉండాలని తద్వారా బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ముందుకు పోవాలని పలువురు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు. మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు, నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఐసిడిఎస్, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం కుసుమాంబ మాట్లాడుతూ సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధి

జిడి నెల్లూరులో

బాలికల దినోత్సవ సభల్లో పలువురి పిలుపు

చెందుతూ ఉన్న నేటి సమాజంలో బాలికల పట్ల అఘాయిత్యాలు ఆకృత్యాలు ఆగడం లేదని వీటి నివారణకు ప్రభుత్వాలు కొత్త చట్టాలను కఠిన శిక్షలను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపరువైజరు హరిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం జడ్పీ హైస్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ సూపరువైజర్ నాగరత్నం మాట్లాడుతూ బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతిరోజూ ఉతికిన దుస్తులు వేసుకోవాలి మన చుట్టుపక్కల ప్రదేశాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల మాత శిశు మరణాలు జరిగే అవకాశం వుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేంద్రనాయుడు, టీచర్లు సూర్యకుమారి, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు గీత, గుణవతి పాల్గొన్నారు.

కుప్పం టౌన్ లో

కుప్పం టౌన్ : కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పరమసముద్రం లోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలలో బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఆయా కార్యక్రమాలలో వక్తలు ప్రసంగిస్తూ నేటి సమాజం లో బాలికల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి రంగంలోనూ బాలురలతో పోటీపడుతూ బాలికలు ఎదగడం ఆనందంగా ఉందని తెలిపారు.

అర్జీలు త్వరిత గతిన పరిష్కరించాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే అర్జీల పరిష్కారాన్ని అధికారులందరూ త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి అధికారుల వద్దకు వస్తారని ఈ విషయంలో చేయదగిన అంశాలను సకాలంలో పరిష్కరించడం ద్వారా మనపై ప్రభుత్వంపై నమ్మకం మరింత పెరుగుతుందని ఇందుకు అధికారులందరూ బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. అర్జీదారుడితో సమస్య గురించి మాట్లాడడం ద్వారా సమస్యపై పూర్తి గా అర్థం చేసుకుని సులభంగా పరిష్కరించవచ్చన్నారు. ఆర్థికపరమైన అంశాలు మినహా పరిష్కరించ తగిన అంశాలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. ఎండార్స్మెంట్ ఇచ్చే విషయంలోనూ అర్థవంతంగా ఉండాలని ఆదేశించారు. ఆర్డీఓలు, బియాండ్ ఎస్ఎల్ లోకి వెళ్లిన అర్జీలను అందుకు కారణాలను సమీక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ముగిసిన న్యాక్ కమిటీ పర్యటన

మాట్లాడుతున్న న్యాక్ కమిటీ బృందం

ప్రజాశక్తి -కుప్పం టౌన్ : ద్రావిడ విశ్వవిద్యాలయంలో న్యాక్ కమిటీ సభ్యులు చేపట్టిన మూడు రోజుల పర్యటన శుక్రవారం ముగిసింది. ఈ పర్యటనలో భాగంగా న్యాక్ టీం గత రెండు రోజులుగా విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాల కేంద్రాలలో పర్యటించి పనితీరును పరిశీలించారు. విశ్వవిద్యాలయ దత్తత గ్రామాలలో పర్యటించి విశ్వవిద్యాలయం తరపున చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించారు. దీంతో పాటు విశ్వవిద్యాలయంలోని వసతి గృహాలు, మైదానాలు, ఆడిటోరియం, మూలికా వనం, జానపద మ్యూజియం, కేంద్రీయ గ్రంథాలయం, పబ్లికేషన్స్, కంప్యూటర్ ల్యాబ్, ఎగ్జామినేషన్ సెక్షన్, డీన్ అకడమిక్ అఫైర్స్ సెక్షన్ వంటి వాటిలో విద్యార్థులకు సంబంధించిన సౌకర్యాలపై ఆరా తీశారు. విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులతో, ప్రస్తుత విద్యార్థులతో, బోధన బోధనేతర సిబ్బందితో వేరువేరుగా సమావేశమయ్యారు. చివరి రోజు శుక్రవారం సాయంత్రం బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులతో ముగింపు సమావేశాన్ని నిర్వహించి తమ పర్యటన అభిప్రాయాలను ఉపకులపతికి సమర్పించామని తెలిపారు. న్యాక్ పీర్ టీం పర్యటన విజయవంతంగా ముగియడంతో విశ్వవిద్యాలయ అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణపై కఠిన చర్యలు: ఆర్‌డీవో

వివాదాస్పద భూములను పరిశీలిస్తున్న ఆర్‌డీవో భవాని

ప్రజాశక్తి -వికోట : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని పలమనేరు ఆర్డిఓ భవాని హెచ్చరించారు. శుక్రవారం వికోట పట్టణంలో వివాదాస్పదంగా మారిన షాదీ మహల్ స్థలాన్ని ఆమె పరిశీలించారు అనంతరం. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఇక్కడ ఎవరైనా ఆక్రమణకు పాల్పడి ఉంటే వాటిని తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మిట్టూరు గ్రామంలో ఇరు కుటుంబాల మధ్య వివాదాస్పదంగా మారిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇరువర్గాలు వాటికి సంబంధించిన రికార్డులను సమర్పించాలని ఆదేశించారు. ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన వినతులపై సమీక్షించారు. వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని సూచించారు. ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి రికార్డులను సక్రమంగా పరిశీలించి త్వరితగతిన వాటికి సంబంధించి నివేదికను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పార్వతి, ఆర్ ఐ మోహన్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు

పాఠశాల మధ్యాహ్న భోజనం, మౌలిక వసతుల పరిశీలన

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు సోషల్ ఆడిట్ బృందం శుక్రవారం తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి సోషల్ ఆడిట్లో వారు పరిశీలించిన వివరాలు తెలిపారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. కర్నూలు నుండి వచ్చిన సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి సుధాకర్ పాఠశాలకు వచ్చిన నిధులు, చేసిన ఖర్చులు, మధ్యాహ్న భోజనం, బాలికల రక్షణకు తీసుకుంటున్న అంశాలు, మరుగుదొడ్ల నిర్వహణ, మౌలిక వసతులు, 28 రికార్డులకు సంబంధించిన వివరాలను పూర్తిగా తనిఖీ చేసి నివేదికలను ప్రభుత్వానికి అందిస్తా మని తెలిపారు.

ఎంఈవోలతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

విద్యార్థులకు ఇబ్బందులొద్దు..

మోడల్ పాఠశాలల ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆదేశం

ప్రజాశక్తి-పలమనేరు: నూతన విద్యా విధానం ప్రకారం విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేపట్టనున్న మోడల్ పాఠశాలల ఏర్పాటు పటిష్టంగా చేయాలని ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన కొత్త విధానం పై నియోజకవర్గం లోని ఎంఈఓలతో ఆయన శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య, హాజరు శాతంతో పాటు మోడల్ పాఠశాలల ఏర్పాటుకు అవకాశం ఉన్న పాఠశాలల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం, తల్లి దండ్రుల నుంచి వ్యతిరేకత రాకుండా ప్రక్రియ జరగాలని, అధికారులు ఇష్టానుసారం చేపడితే డ్రాపౌట్స్ పెరిగే అవకాశం ఉంటుందని కాబట్టి పటిష్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఎంఈఓలు చొరవ చూపాలని సూచించారు. ఈ సమీక్షలో పలమనేరు, పెద్దపంజాణి, గంగవరం, బైరెడ్డి పల్లి, వి కోట, ఎంఈఓలు లీలారాణి, గోపాల్ రెడ్డి, తులసిరాం, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, మురుగేష్ ఉన్నారు.

రోడ్డు ప్రమాద ఘటనలో ఆర్టీసీ డ్రైవర్‌కు ఏడాది జైలు, జరిమానా

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: ఓ రోడ్డు ప్రమాద ఘటన కేసులో ఆర్‌టిసి డ్రైవరుకు ఓ ఏడాది జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి శుక్రవారం తీర్పు ఇచ్చారు. మండలం లోని అప్పిరెడ్డి కండ్రిగ వద్ద 2021 ఆగస్టు 29తేదీ పుత్తూరు నుంచి చిత్తూరు వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో గంగాధర నెల్లూరు మండలం వింజం పంచాయతీ గడ్డంపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు గంగాధర నెల్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు నాలుగు సంవత్సరాల పాటు నడుస్తూ ఏపీపీ స్వాతి మృతుడి తరపు న్యాయవాదిగా నిలవడంతో విచారణలో భాగంగా శుక్రవారం స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి పి వెన్నెల వాదోపవాదాలు విన్న తర్వాత ఆర్టీసీ డ్రైవర్ గంభీరంను నిందితుడిగా నిర్ధారిస్తూ ఏడాది జైలు శిక్షతో పాటూ వెయ్యి రూపాయలు జరిమానా విధించారు.

నేడు రుణాలు పంపిణీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వయంసహాయక సంఘాలకు బ్యాంకు రుణాలను పలమనేరు ఎమ్మెల్యే యన్ అమరనాథ రెడ్డి శనివారం పంపిణీ చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు బైరెడ్డిపల్లె మండ లం లోని మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు , అన్ని శాఖల అధికారులతో మండల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షనున్నారు. మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు , అన్ని శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశానికి వచ్చే వారు వారి వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలు రెండు కాపీలు తీసుకు రావాలని అధికారులు పేర్కొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జి వీరపాండియన్ తెలిపారు. జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలసి మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు అమలు, వ్యాధి నిరోధక కార్యక్రమాలు, ఆసుపత్రి భవన నిర్మాణ నాణ్యత, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్, ఆయుష్మాన్ భారత్ హెల్త్ రికార్డ్స్, తదితర అంశాల పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులకు ఖర్చు పెడుతోందని, క్షేత్ర స్థాయిలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది పని తీరును నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రులకు వస్తున్న వ్యాధిగ్రస్తులకు సంబంధించి ఓపి రిజిష్టర్ ను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వ్యక్తికి సంబంధించి వైద్య సేవల కోసం ఆబా కార్డు ను ప్రభుత్వం అందిస్తోందని, వంద శాతం రిజిస్ట్రేషన్‌లు చేయాలని సూచించారు. గర్భిణులు గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయిన తరువాత వరకు తల్లి, బిడ్డ ఆరోగ్య పరిస్థితులపై ఆశా వర్కర్లు , ఏఎన్ఎంలు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రతి రోజూ వైద్యాధికారులు కింది స్థాయి సిబ్బంది అయిన ఎమ్మెల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశ, సూపరువైజర్లతో ప్రతిరోజు అన్ని కార్యక్రమాలను సమీక్షించాలని, ఎప్పిటికి వెళ్లినప్పుడు అక్కడే ఆ గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విషయాలను సమీక్షించి పరిష్కరించుకోవాలని సూచించారు. పనితీరు మెరుగుపరుచుకునే విధానాన్ని అనుసరించేలా ఉండాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో సబ్ సెంటర్లు పీహెచ్‌సి లలో చిన్నపాటి మరమ్మతులను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పూర్తి చేసుకోవాలని డిఎంఅండ్ హెచ్‌ఓను ఆదేశించారు. జిల్లాలో పరిస్థితుల ఆధారంగా ఏ ప్రాంతాలలో ఏ మందులు ఎక్కువ అవసరమో అందుకు అనుగుణంగా మందుల నిల్వలను ఉంచుకొనేలా ఏజెన్సీ వాళ్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రులలో పరికరాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల నుండి బయో మెడికల్ వేస్ట్‌ను పక్కాగా సేకరించి డిస్పోజ్ చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 459 మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లు ఎంఎల్‌హెచ్‌పిలు, 540 మంది ఏఎన్ఎంలు, 1,526 మంది ఆశా వర్కర్లు వున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహణలో భాగంగా 76,629 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి 3,500 మందికి కంటి సమస్యలు గుర్తించి కళ్లజోళ్లు పంపిణీ చేశామని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌కు వివరించారు. దోమల నిర్మూలనకు అవసరమైన చర్యలను చేపడుతున్నామని, ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటిస్తున్నామన్నారు. జిల్లాలో 14 నవంబర్ 2024 నుండి 15 జనవరి 2025 వరకు 612 సచివాలయాల పరిధిలో ఎన్ సి డి -3.0 సర్వే చేపట్టి ఇంటింటి సర్వే కింద 84,579 గృహాలలో సర్వే నిర్వహించమన్నారు. ఇందులో భాగంగా హై బిపి, మధుమేహం, నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వార కేన్సర్ ఉన్న వారిని గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టరు సుధారాణి, డి సి హెచ్ ఎస్ డాక్టరు ప్రభావతి, పిఆర్‌ఎస్‌ఈ చంద్ర శేఖర్ రెడ్డి, ఎన్‌టిఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డాక్టరు సుదర్శన్, డిఐఓ హనుమంత రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వర్మి కంపోస్ట్‌ను విక్రయించి సంపద పెంచాలి

పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పన సమీక్షా సమావేశంలో డీపీవో ఆదేశం

మాట్లాడుతున్న డీపీవో కె సుధాకరరావు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: సంపద కేంద్రాల నుంచి వర్మి కంపోస్ట్ తయారు చేసి ప్రభుత్వ సబ్సిడీ ధరలతో రైతులకు విక్రయించి సంపద సృష్టించాలని డీపీవో కె సుధాకరరావు పేర్కొన్నారు. డీపీవో వెదురుకుప్పం మండలంలోని పచ్చికాపల్లం, కొమరగుంట గ్రామ పంచాయతీల ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లను శుక్రవారం పరిశీలించారు. మండలంలోని ఎస్‌డబ్ల్యుపి సి షెడ్లు అన్ని మార్చి 31వ తేదీ నాటికి పూర్తి స్థాయి లో వాడుకలోకి తీసుకురావాలని, వర్మీ తయారు చేసి రైతులకు విక్రయించాలని తగు సూచనలు ఇచ్చారు. డిపిఓ ఆధ్వర్యంలో వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌కి గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్వహణ , స్వర్ణ పంచాయతీ అసెస్మెంట్ ఎంట్రీ విధానం గురించి , గ్రామ పంచాయతీలలో తాగునీరు, పారిశుధ్య నిర్వహణ , ట్యాంకుల నిర్వహణ, తదితర అంశాలపై తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఏ అమరనాథ్ , ఈవోపీఆర్డి ఎల్ పురుషోత్తం , ఏవో నాగరాణి, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

పాత బస్టాండ్ అభివృద్ధికి చర్యలు: ఎమ్మెల్యే

పాత బస్టాండులో వేగంగా సాగుతున్న అభివృద్ధి పనులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నడిబొడ్డున ఉన్న పాత బస్టాండ్ అభివృద్ధికి చర్యలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రత్యేక చొరవతో పనులు వేగవంతమయ్యాయి. పాత బస్టాండ్ ఆవరణాన్ని అత్యాధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక ప్రణాళికల రూపొందించారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పాత బస్టాండ్ ప్రాంగణాన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన మల్టిపుల్ కాంప్లెక్స్ అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బస్టాండ్ ఆవరణలో వ్యాపారాలు చేసుకుంటున్న వారిని ఒప్పించి, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించారు. బస్టాండ్ ఆవరణాన్ని నగరపాలక అధికారులు సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించారు. స్థలం చుట్టూ తాత్కాలిక ప్రహరీ నిర్మించారు. బస్టాండ్ ఆవరణాన్ని పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళిక లు సిద్ధం చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా బస్టాండ్ ఆవరణాన్ని సిద్ధం చేస్తున్నారు.

అర్ధాకలి చదువులు..

'పది' విద్యార్థులకు తప్పని కష్టాలు..

ప్రజాశక్తి- పూతలపట్టు: ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ రూపొందించిన వంద రోజుల ప్రణాళికను గత నెల నుంచి అధికారులు అమలు చేస్తున్నారు. దీంతో పాటు కొన్నాళ్లుగా ప్రతి పాఠశాల లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఉదయం 8 గంటలకే పాఠశాలలకు చేరుకుంటున్నారు. వీరంతా ఉదయం అర్ధాకలితోనే పాఠశాలలకు వస్తున్నారు. మధ్యాహ్నం పాఠశాలల్లో భోజనం చేస్తున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులు ఉండడంతో ఆకలితో చదువుపై దృష్టి సారించలేక పోతున్నామని వాపోతున్నారు.

నియోజకవర్గంలో ఇలా..

మార్చి 17 నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బడుల్లో ప్రత్యేక తరగతులు, సబ్జెక్టు నిపుణులు రూపొందించిన నమూనా పరీక్ష నిర్వహిస్తున్నారు. సర్కారు బడులకు వచ్చే వారిలో అధిక శాతం మంది పేద విద్యార్థులే ఉంటున్నారు. వీరు దూర ప్రాంతాల్లో పాఠశాలలకు చేరుకోవడంతో సాయంత్రం సమయంలో ఆకలితో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వీరికి ఉదయం 8 గంటలకే ప్రత్యేక తరగతు లు ఉండడంతో తొందరగా పాఠశాలకు చేరుకుం టున్నారు. ఆ సమయంలో ఇంటి వద్ద ఏమీ తినకుండా వస్తులతో వస్తున్నామని సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి చేరుకునే సరికి ఆలస్యం అవుతుండడంతో అప్పటివరకు ఆకలితో ఉంటున్నామని విద్యార్థులు పేర్కొంటు న్నారు. నియోజక వర్గంలో 35 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా ఇందులో సుమారు 6,900 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు.

దాతల సహకారం కావాలి

సాయంత్రం విరామ సమయంలో కొంత మంది బయట దుకాణాల వద్ద చిరుతిళ్లు కొనుగోలు చేసుకుంటున్నారు. డబ్బులేని వారు పాఠశాలలో ఆకలితో వుంటున్నారు. సాయంత్రం సమయంలో దాతలు స్పందించి ఆయా పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తే వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

పూతలపట్టు నియోజకవర్గ వ్యాప్తంగా పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం సమయంలో అల్పాహారం అందిస్తే వారు చదువుపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం లభిస్తుంది.

టెన్తు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి: ఎంఈవో

టెన్తు విద్యార్థుల విద్యా సమర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

ప్రజాశక్తి -గుడిపాల : పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఈఓ గణపతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరంగంపల్లి ఉన్నత పాఠశాలలో వందరోజుల కార్యక్రమం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లా డుతూ విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకే వంద రోజులు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టినట్లు ఆయన తెలిపారు. సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిం చాలన్నారు. విద్యార్థులు హాజరు గురించి హెచ్‌ఎం మధుని అడిగి తెలుసు కున్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మరుగుదొడ్లు, వంటగదిని ఆయన పరిశీలించారు.

వాసవి వనిత క్లబ్ కార్యవర్గ ఎన్నిక

వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి-చౌడేపల్లి: వాసవి వనిత క్లబ్ ఎన్నికలు స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. వాసవి క్లబ్‌కు అధ్యక్షుడిగా అమరావతి శ్రీనాథ్, కార్యదర్శిగా బైసాని లోకేష్, కోశాధికారిగా అమరావతి అమర్నాథ్, వాసవి క్లబ్ వనితకు అధ్యక్షురాలిగా అన్నం రంగవల్లి, కార్యదర్శిగా ఇస్సానాగలక్ష్మి, కోశాధికారిగా కలపాటి వాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి 211 ఏ జిల్లా అధికారి రవి తేజస్వి, కార్యదర్శి కోమలాదేవి వినయ్ కుమార్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఇస్సా నాగలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

మూగజీవాలకు టీకాలు వేయించండి

పశు వైద్యాధికారిణి చందన ప్రియ

ప్రజాశక్తి -సోమల: పశువులు, మేకలు, గొర్రెలు మేపుతున్న యజమానులు అపోహలు వీడి వాటికి సరైన సమయం లో టీకాలు, మందులు ఇప్పించడం ద్వారా మూగజీవాలు మృత్యువాత పడకుండా ఉంటాయని పశు వైద్యాధికారిణి చందన ప్రియ అన్నారు. 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ గురి కాని వారి పల్లిలో పశు వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 180 పశువులకు పిడుదు ల వ్యాధికి పిచికారి, 125 పశువులకు 46 దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. 22 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు అందించారు. 700 గొర్రెలు , మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ, టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల సేవలు గురించి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారిణి చందన ప్రియ

ఉజ్వల భవిష్యత్‌కు ఉత్తమ విద్య పాలిటెక్నిక్

అవగాహనా సదస్సు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాలిటెక్నిక్ విద్య ఎంతగానో దోహద పడుతుందని వైస్ జీమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగన్నాథరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కుప్పం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పాలిటెక్నిక్ విద్యపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య విద్యార్థులు ఎంచుకోవడం ద్వారా త్వరిత గతిన ఉద్యోగం పొందే అవకాశం ఉందని, అంతేకాక ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్య అభ్యసించడానికి పాలిటెక్నిక్ పునాది వంటిదని తెలిపారు. పదవ తరగతి చదువుతున్న, ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు పాలిటెక్నిక్ చదవడానికి అర్హులని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పది గ్గరు విద్యార్థులు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హత చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సయ్యద్ హుసేన్ మియాన్, డాక్టర్ జీఎస్ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ బాబు, ఈశ్వరాచారి, ప్రతిభ, ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీ తత్వంతో ఎదగాలి

కుప్పం బేలర్ హైస్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి -కుప్పం టౌన్ : విద్యార్థుల్లో పోటీ తత్వంతో ఎదగాలని నిర్వాహకులు పేర్కొన్నారు. కుప్పం బేలర్ హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో భాగం గా పట్టణ పరిధిలోని నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణంలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల నిర్వాహకులు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పోటీతత్వంతో ఎదగాలని సూచించారు. రాబోవు గణతంత్ర దినోత్సవ సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం నాడు బహుమతులు ప్రదానం చేయనున్నామన్నారు.

పశు ఆరోగ్య శిబిరానికి భారీ స్పందన

పశువులకు వైద్యం అందిస్తున్న పశువైద్యులు

ప్రజాశక్తి - సదుం : మండల పరిధిలోని తిమ్మాజానడు పల్లి గ్రామపంచాయతీ, కొర్లకుంట వారి పల్లెలో శుక్రవారం సదుం పశు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమల మండల సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. శిబిరానికి హాజరైన పాడి రైతులకు, గొర్రెల పెంపకం దారులకు గర్భకోశ వ్యాధులపై, నట్టల నివారణ పై, పిడుదుల నివారణపై అవగాహన కల్పించారు. శిబిరంలో 220 పశువులకు వైద్య సేవలు అందించినట్టు సదుం పశువైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మహేష్, జగదీష్, అలీ, విష్ణు, గౌతమ్, పాడి రైతులు, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

నేడు ఓటర్ల దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి -విజయపురం, నగరి : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో భవానీ శంకరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ అనంతరం పీసీఎన్ ఉన్నత పాఠశాలలో సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో సీనియర్ సిటిజన్లు ఐదు గురిని సన్మానిస్తామన్నారు. పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి అందజేస్తామన్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు ఐసిడిఎస్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో "జాతీయ బాలికా దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం పౌష్టికాహారం స్వీయ రక్షణ ఉన్నత విద్య వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ లీలారాణి– లింగ వివక్షిత గురించి, బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నగ్మా. బాలల హక్కులపై అవగాహన కల్పించారు. మహిళా పోలీసులు. చట్టాలు గురించి అవగాహ న కల్పించారు. పిల్లలకు పాటల పోటీలు పెట్టి ముగ్గరికీ బహుమతులు .ఈ కార్యక్రమంలో లత, అంగన్‌వాడీ టీచర్లు, మమళా సంరక్షణ కార్యదర్శులు, స్కూలు టిచర్లు విద్యార్థులు పాల్గొన్నారు .

విజయపురం, నగరి : ఆడపిల్లల పట్ల వివక్షతకు తావు ఉండకూడని సీడీపీవో కృష్ణవేణి అన్నారు. శుక్రవారం విజయపురం , నగిరి మున్సిపాలిటీ పరిధి పుదుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల భేదభావాన్ని ప్రదర్శించటం సరికాదని, వారికి బాలురతో సమానంగా ఎదిగే అవకాశాలు లభించేలా చూడాలన్నారు. ఆడపిల్ల నట్టింట్లో తిరుగుతుంటే.. ఆ ఇంట్లో మహాలక్ష్మీ ఉన్నట్టే అన్నారు. ఆకాశంలో సగం తామంటూ.. అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న ఆడవారికి ప్రస్తత ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తోందన్నారు. ప్రతి పథకంలోను ఆడవారికి ప్రాధాన్యమిస్తున్నారన్నారు. సమాజంలో బాలికల సంరక్షణతో పాటు హక్కులు, ఆరోగ్యం, విద్యా, సామాజిక ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించటమే ధ్యేయంగా ప్రతి ఏడాది జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నతమైన చదువులు చదివి, గొప్ప పదవులు ఆధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శంకరమ్మ, లక్ష్మి ,ఆషాలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - యాదమరి: ఉపాధి హామీ ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సేవా సంఘం డైరీని చిత్తూరు కలెక్టర్, సుమిత్ కుమార్, ఉపాధి హామీ జిల్లా సంచాలకులు రవికుమార్ చేతుల మీదుగా డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. కలెక్టర్ కార్యాలయం లో చిత్తూరు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధి హామీ ఉద్యోగస్తుల సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సేవ అధ్యక్షులు గుణశేఖర్, అన్నమలై, మురుగేషన్, కిరణ్ కుమార్, విశ్వనాథన్, బాల, వాలే నాయక్ , మనోహర్, ఏపీ ఒ బాల పాల్గొన్నారు.

ఉపాధి హామీ ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలు చూపాలని ధర్నా

ప్రజాశక్తి -విజయపురం: జగనన్న పేరుతో ఇంటి పట్టాలు ఇచ్చి స్థలాలు చూపడం లేదని మండల కేంద్రంలో విజయపురం తహశీల్దారు కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. మండలంలోని కేవీపురంలో ఇంటి పట్టాలు ఇచ్చి స్థలాలు చూపలేదని, తాము ఎక్కడ ఇళ్లు కట్టుకోవాలని ఆరోపించారు. సర్వే నెంబరు 183 పేరుతో సుమారు 70 పట్టాలు ఇచ్చారని, కానీ రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదన్నారు. ప్రతి లబ్ధిదారుడికి మూ డు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీతో భవాణీశంకరి, తహశీల్దార్ కిరణ్ మాట్లాడుతూ సర్వే చేసి ఇంటి స్థలాలు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోదండయ్య, సీపీఐ నాయకులు ఏసుపాదం, జయలలిత, శారద, నందిని, సొక్కమ్మ, చిన్నమ్మ, మునివేలు, రాజేష్ పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

ఆర్టిఫిషియల్ ఇంజనీర్లదే భవిష్యత్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఆర్టిఫిషియల్ ఇంజనీర్లకు మంచి భవిష్యత్ వుందని ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయం ఇంజినీరింగ్ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం, జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవాలను నిర్వహించడం శుభ పరిమాణం అని గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశుభ్రత ఆవశ్యకత, వ్యవసాయంలో రసాయన ఎరువులు విపరీత పరిణామాలు, స్మార్ట్‌ఫోన్, సామాజిక మాధ్యమాల సక్రమ వాడకం, లేకుంటే కరిగే దుష్ప్రభావాల గురించి వివరించడంపై ఇంజినీరింగ్ విద్యార్థుల సామాజిక స్పృహను అభినందించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుప్పలపల్లి మురళి, ఇంజనీరింగ్ కాలేజ్ లెక్చరర్లు రాజేష్, తమన్, షణ్ముఖ ప్రియ, పవిత్ర జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు అరుణ శివప్రసాద్, అవధాని అరుణ శివ ప్రసాద్, ఉపాధ్యాయులు సంజీవి పిల్లారప్ప, ప్రేమ కృష్ణ, సంపంగి, మోహన్ రెడ్డి, ధన శేఖర్, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి గజేంద్ర పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులు

పాఠశాలలో సామాజిక తనిఖీ గ్రామసభ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సోషల్ ఆడిట్ డిఆర్పి బి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో శుభ్రత,మౌలిక వసతులు కల్పన,మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణ, పాఠశాలకు విద్యార్థులు హాజరు శాతాన్ని రిజిస్టర్లు పరిశీలించారు.అనంతరం పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభ నిర్వహించి తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి స్థానిక విద్యార్థుల తల్లిదండ్రుల ప్రజా ప్రతినిధుల సహకారం అవసరమని పాఠశాల విద్యాభివృద్ధికి కలిసి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ పిళ్లే, పాఠశాల కమిటీ చైర్మన్ అమరావతి,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ పాఠశాల మా కొద్దు!

- ఆగ్రహంతో పాఠశాలకు తాళం వేసిన గ్రామస్థులు
- చర్యలు తీసుకుంటామని డీవైఈవో హామీ
- గ్రామస్థులకు నచ్చజెప్పి పాఠశాలను తెరిపించిన సీఐ

ప్రజాశక్తి- విజయపురం, నగరి : 'ఈ పాఠశాల మాకొద్దు...!' అంటూ మండలంలోని ఎం.కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం ఉదయం గ్రామస్థులందరూ కలిసి తాళం వేశారు. పాఠశాలలోకి ఉపాధ్యాయులను, విద్యార్థులను ఎవ్వరినీ లోపలకు వెళ్లనివ్వలేదు. ఉపాధ్యాయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాఠశాల వద్దకు పోలీసులతో పాటు చేరుకున్న సీఐ మహేశ్వర్ గ్రామస్థులతో చర్చించారు. సమస్యను అధికారులకు విన్నవించుకుంటే పరిష్కృత మవుతుందంటూ డీవైఈవో ప్రభాకర్ రాజు, ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయంలను రప్పించి సమావేశ పరిచారు. వారి వద్ద గ్రామస్థులు పాఠశాలలో జరిగే ఆకృత్యాలను వెళ్లగక్కారు. ఒకప్పుడు తమ ఊరి పాఠశాల ఫలితాల్లో మేటిగా ఉండి ప్రశంసలు అందుకుందన్నారు. గ్రామంలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకే అందరూ తమ పిల్లల్ని పంపించేవారమన్నారు. ఈ పాఠశాలలో ఎం.కొత్తూరుతో పాటు, మాంగాడు, మాంగాడు దళితవాడ ప్రాంతాల నుంచి విద్యార్థులు చదువుకుంటారు. 420 మంది విద్యార్థుల దాకా ఇక్కడ చదువుకునేవారన్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను ప్రభుత్వం గాలికొదిలేయడంతో విద్యార్థుల్లో క్రమశిక్షణ కొరవడిందన్నారు. వారిని అదుపులో పెట్టాల్సిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుకూడా వారిని చూసి భయపడే పరిస్థితి దాపురించిందన్నారు. ఎన్నిసార్లు వారికి ఫిర్యాదుచేసినా ఫలితం శూన్యమన్నారు. ఉపాధ్యాయులు పాఠాలు చెబుతుంటే వెనకచేరి చావుమేళం వాయించడం, పాఠాలు చెబుతుండగా బయటకు వచ్చి గోడదూకి వెళ్లడం, బాత్రూమ్‌ల పక్కకు వెళ్లి గంజాయి సేవించడం, మహిళా ఉపాధ్యాయుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ప్రశ్నించే ఉపాధ్యాయుల చొక్కాపట్టుకోవడం అంటూ విద్యార్థులు గాడితప్పారన్నారు. కొందరు ఉపాధ్యాయులు వీరిని ఖండించి వీరిచేత అవమాన పడుతుంటే, కొందరు ఉపాధ్యాయులు ప్రోత్సహించి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారన్నారు. మహిళా ఉపాధ్యాయులు కంటతడి పెట్టిన సంద ర్భాలు ఉన్నాయన్నారు. ఇలా మాంగాడు దళితవాడ నుంచి వచ్చే పదిమంది విద్యార్థులు ఉన్నారని వారుచేసే ఆగడాలు విద్యార్థులందరి భవిష్యత్తును ప్రశ్నార్థంగా మార్చేయడం మొదలుపెట్టిందన్నారు. దీంతో పలువురు తమ పిల్లలను ఈ పాఠశాలలో చదువు మాన్పించి ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించేశారన్నారు. దీంతో 420 మంది చదివే పాఠశాలలో నేడు 200 మంది మాత్రమే చదువుతున్నారు. గాడి తప్పిన విద్యార్థుల ఆగడాలు ప్రస్తుతం పాఠశాల ప్రహరీ దాటి గ్రామస్థులను కూడా వేదింపులకు గురిచేస్తోందన్నారు. గ్రామంలోని కొందరు యువకులు ఆగడాలు చేసే విద్యార్థులను నిలదీస్తే వారు తమ అనుయాయులతో గ్రామంలోకి వచ్చి ఇళ్లలోకి చొరబడి కొట్టారన్నారు. విద్యార్థులను ఇలా తయారేచేసే పాఠశాల మా గ్రామానికే వద్దన్నారు. డీవైఈవో మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడిన వారందరిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనిపై చర్యలు తీసుకుంటే ఉధృతంగా ఉద్యమాలు చేస్తామని గ్రామస్థులు హెచ్చరించారు.

గ్రామస్తులతో చర్చిస్తున్న విద్యాధికారులు

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచారు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ కు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు , ఐటీ మంత్రి లోకేష్ సమిష్టి కృషితో పెంచారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన నాలుగు రోజులుగా దావోస్ లో జరిగిన ప్రపంచ పెట్టుబడుల సదస్సులో ముఖ్యమంత్రి, ఐటీ మంత్రి, కేంద్ర మంత్రులు, అధికారుల బృందం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, అనువైన పరిస్థితులను వివరించి పెట్టుబడులను సాధించడంలో విజయం సాధించారన్నారు. ఐటీ మంత్రి లోకేష్ పుట్టినరోజు నాడు వేడుకలకు దూరంగా రాష్ట్ర ప్రయోజనాలు, యువత భవిష్యత్తు కోసం దావోస్ సదస్సులో వరుస సమావేశాల్లో పాల్గొని తన నిబద్ధతను చాటుకున్నారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి స్విస్ మెన్ సంస్థ రాష్ట్రంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ముందు వచ్చిందని, ఓర్లికాన్ అడ్వాన్స్ కోటింగ్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయనుందని, ఏఐ సెంటర్ల ఏర్పాటుకు ఆసక్తి చూపించిందన్నారు. రాష్ట్రంలో రీసెర్చ్ టెక్స్ టైల్ యూనిట్ ఏర్పాటుకు స్విస్ టెక్స్ టైల్స్ ముందుకు రావడం, ప్రపంచంలోనే అతిపెద్ద సముద్రయాన రంగ సంస్థ మార్క్స్ ఏపీలో సముద్ర తీరం పట్ల ఆసక్తి చూపించిందన్నారు. ఆరోగ్య, విద్యా రంగాల్లో ఏపీని అగ్రగామిగా మార్చేందుకు మిలిందా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ తో ముఖ్యమంత్రి చర్చలు జరపడం, రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నస్టిక్స్ నెలకొల్పేందుకు, కృత్రిమ మేధ వర్సిటీని ఏర్పాటు చేసేందుకు బిల్ గేట్స్ సమ్మతించిందని పేర్కొన్నారు. కాగ్నిజెంట్ రాష్ట్రంలో కార్యకలాపాల ప్రారంభించేందుకు ఐటీ మంత్రి లోకేష్ చేసిన కృషి ఫలించిందన్నారు. అపోలో టైర్స్, హెచ్ సిఎల్, హెకెన్, ఎజిలిటీ తదితర సంస్థలతో ఐటీ మంత్రి జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయన్నారు.

పెట్టుబడులు రాకపోవడానికి అరాచక పాలనే కారణం

ప్రజాశక్తి -విజయపురం, నగరి : రాష్ట్రానికి పెట్టుబడులు రాకపోవడానికి అరాచక రెడ్‌బుక్ పాలనే కారణమని మాజీ మంత్రి, రాష్ట్ర వైసిపీ అధికార ప్రతినిధి ఆర్కే రోజా అన్నారు. దావోస్ పర్యటనలో రాష్ట్రానికి ఎలాంటి పెట్టుబడులు రాకపోవడంపై శుక్రవారం ఆమె ఈ మేరకు స్పందించారు. పక్క రాష్ట్రం తెలంగాణకు లక్ష 32 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, రూ.15.7లక్షల కోట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ఎంవోయు చేసుకుందన్నారు. 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు ఉత్తచేతుల్తో తిరిగివచ్చారన్నారు. అందరూ పెట్టుబడులతో వస్తే చంద్రబాబు కట్టుకథలతో వచ్చారన్నారు. నాలుగు లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాడని ఆశపడ్డ రాష్ట్రప్రజలకు నిరాశే ఎదురైందన్నారు. ఇక్కడైతే పచ్చమీడియాతో మభ్యపెట్టేవారని అక్కడ కుదరలేదన్నారు. దావోస్‌కు లోకేష్‌ను మాత్రమే తీసుకెళ్లిన చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ను ఎందుకు తీసుకెళ్లలేదన్నారు. తీసుకెళితే లోకేష్‌కు మార్కులు తగ్గుతుందనా? అని ప్రశ్నించారు. నేషనల్ మీడియాలో తండ్రి కొడుకులు ప్రమోట్ చేసుకోవడం తప్ప మరేం జరగలేదన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దావోస్‌లో రూ.1.26 లక్షల కోట్లు ఎన్‌వోయూ తీసుకువచ్చారన్నారు. విశాఖలో గ్లోబల్ ఇన్‌వెస్ట్‌మెంట్ సమ్మిట్ ఏర్పాటుచేసి రూ. 13.5 లక్షల కోట్ల ఎంవోయూలు తీసుకువచ్చాన్నారు. ఈ నెలలో సాక్షాత్తు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేసిన ప్రాజుక్టులు జగనన్న తీసుకువచ్చినవే అన్న విషయం రాష్ట్ర ప్రజలు మరవరన్నారు. ఏడు నెలల కాలంలో ఆయన పాలన రాష్ట్ర పరువు ప్రతిష్ట దిగజార్చే విధంగా ఉందన్నారు. జిందాల్ కంపెనీని బెదిరించి పంపించారని, ఐపీఎస్, అధికారులును వేధిస్తూ, బెదిరింపులకు పాల్పడు తున్నారని, ఇలా వేధిస్తే ఎలా పెట్టుబడులకు పెట్టడానికి వస్తారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందని పవన్‌కళ్యాణ్ చెప్పినా ముఖ్యమంత్రి ఇంకా స్పందించలే దన్నారు. ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదన్నారు. ఆయన సీనియారిటీని మాటలు నిలబెట్టడంలో చూపాలన్నారు.

మాజీ మంత్రి ఆర్కేరోజా

క్రైం న్యూస్

స్కూటర్లు ఢీ

ఒకరికి గాయాలు

ప్రజాశక్తి-చౌడేపల్లి: ఎదురుగా వస్తున్న రెండు స్కూటర్లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చౌడేపల్లిలో చోటు చేసుకుంది. చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో బస్టాండుకు కూతవేటు దూరంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్వి చక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మండలంలోని బండమీద పల్లికి చెందిన పరమేశ్వర (26) కాలికి బలమైన గాయమైంది. గాయపడ్డ అతడిని స్థానికులు స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు పుంగనూరుకు సిఫారసు చేశారు.

నాటు సారా ఊట ధ్వంసం

40 లీటర్ల స్వాధీనం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ముందస్తు సమాచారంతో దాడిచేసి నాటు సారాతో పాటు బెల్లం ఊటను ఎక్సైజు పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్సు మెంటు కమిషనర్ శ్రీనివాసాచారి ఆదేశాల మేరకు కార్వేటి నగరం ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్ పురం మండలం చిన్న తయ్యూరు దళితవాడకు దక్షిణం ఎల్లంపల్లి గ్రామానికి ఉత్తరం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో వున్న పెద్ద కాలువ వంకలో నాటు సారాయి తయారీకి సిద్ధంగా వుంచిన బెల్లపు ఊట 200 లీటర్లు, సుమారు 1200 లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం చేశారు. 40 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని కార్వేటి నగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించారు. ఈ దాడులలో చిత్తూరు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ , హెడ్ కానిస్టేబుల్ ముని సుందరం, రామచంద్రయ్య, సురేంద్ర బాబు, విజయ్ కుమార్, గీత పాల్గొన్నారు.

సోమల: పుంగనూరు ఎక్సైజ్ , ప్రొహిబిషన్ శాఖ నిర్వహించిన దాడుల్లో సోమల మండలం పేటూరు గ్రామానికి చెందిన రెడ్డప్ప నాటు సారా కలిగి ఉండగా అరెస్టు చేశామని, గురి కాని వారి పల్లి వద్ద హరినాథ్ నాటు సారాయి ఐదు లీటర్లు కలిగి ఉండగా దాడి చేసి ఇద్దరిపై కేసు నమోదు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని ఎక్సైజ్ ఎస్ఐ సురేష్ రెడ్డి, ఎం వేణుగోపాల రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఢిల్లీ బాబు, కానిస్టేబుళ్లు శ్వేతా మమత సురేంద్ర కిషోర్ వినోద్ సురేంద్రబాబు తెలిపారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి -రొంపిచెర్ల: ఓ హత్య కేసుకు సంబంధించి పోలీసులు నిందితులను శుక్రవారం అరెస్టు చేశారు. పులిచెర్ల మండలం బోడి రెడ్డి గారి పల్లి పంచాయతీ ఆవుల పెద్ది రెడ్డి గారి పల్లికి చెందిన దుర్గం ప్రభాకర్ ఈనెల 13వ తేదీ హత్యకు గురయ్యాడు. బత్తుల సుబ్బయ్య అనే వ్యక్తి ప్రభాకర్ కు చెందిన పొలంలో ఆవులను మేపుతుండగా ప్రభాకర్ భార్య భూలక్ష్మికి సుబ్బయ్యకు మధ్య గొడవలు జరగడంతో పాత కక్షలు మనసులో పెట్టుకొని ఎలాగైనా చంపాలని పథకం ప్రకారం 18వ తేదీ ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్రభాకర్ ఒంటరిగా పొలం పనులు చేసుకుంటుండగా శివశంకర్ అనే వ్యక్తికి కత్తి ఇచ్చి, మహేష్, గిరి లకు చెరొక కట్టిన ఇచ్చి చంపమని పంపాడు. వీరిని చూసి ప్రభాకర్ పారిపోవడానికి ప్రయత్నించగా శివశంకర్ మెడపై కత్తితో దాడి చేశాడు. అదే కత్తిని మహేష్ తీసుకుని రెండు కాళ్ల మీద దాడి చేశాడు. ఈ క్రమంలో తీవ్ర గాయాలతో ప్రభాకర్ అక్కడికక్కడే మరణించాడు. ముగ్గురు పారిపోయారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన కల్లూరు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి కల్లూరు బస్టాండులో నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. పూతలపట్టు ఎస్ఐ, కల్లూరు ఇన్‌ఛార్జి ఎస్ఐ నిందితులను రిమాండ్ కు తరలించారు.

ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని మదనపల్లె రోడ్డులో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. రఘువీరా రెడ్డి కాలనీ చెందిన మొగిలిశ్వరయ్య ద్విచక్ర వాహనంపై వెళుతుండగా వేగంగా వచ్చిన ఆటో వెనుక నుండి ఢీ కొట్టింది. దీంతో ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీ కొట్టి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ముగిలేశ్వరయ్య సంబంధించిన కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గాయపడడానికి కారణమైన వ్యక్తులపై కోపోద్రిక్తులయ్యారు. తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పోలీసులు, అక్కడికి చేరుకుని క్షతగాత్రుడిని వైద్యం నిమిత్తం పలమనేరుకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సీఎస్ఐ బెతెల్ చర్చి ప్రారంభం

సీఎస్ఐ బెతెల్ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న రెవరెండ్ హెన్రీ శర్మ

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండ లంలోని నెల్లేపల్లిలో కొత్తగా నిర్మించిన సీఎస్ఐ బెతెల్ చర్చిని ప్యారిషాల్, బెల్ టవర్ తమిళనాడు వేలూరు అధ్యక్ష మండలం పీఠాధిపతి రెవరెండ్ హెన్రీ శర్మ నిత్యానందం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ శర్మ నిత్యానందం మాట్లాడుతూ మానవాళికి రక్షణ దొరుకు తుందన్న నమ్మకంతో పాటు దేవుని పరిచర్య చేయడానికి నిర్మించిన స్థలమే ఆలయం అన్నారు. నెల్లేపల్లె లో క్రైస్తవులు ఆర్థిక సహకారంతో 1.18కోట్లతో కొత్త చర్చి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసినందుకు బిషప్ వారందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర నెల్లూరు బోధకులు సురేష్, పరిచర్యకులు కరుణాకరన్, రఘుబాబు, మాజీ సర్పంచ్ పుష్పరాజ్, గురుమండల కార్యదర్శి కోటి, నెల్లేపల్లె దళితవాడ పెద్దలు ప్రభు, దొరస్వామి, చెల్లా, వెంకటేష్, సీమ, మైకేల్, మేషక్, డేనియల్, యాకోబు, విజయకుమార్, ఇంజనీర్ పీటర్ పాల్, మేస్త్రీ మేషక్, పలువురు క్రైస్తవులు, ప్రజలు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - సదుం : మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పేరెంట్స్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అభియాన్ ఎస్ ఆర్ పి యం. బుజ్జ, డిఆర్పి జి. శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు ప్రత్యేక డార్మెటరీ గదులు, వంటగది, భోజనశాల, గ్రంథాలయ గది, సైన్స్ ల్యాబ్ గదులు, ప్రహరీ గోడ ఎత్తు పెంచడం, తదితర అంశాలపై ఎస్ఎంసి సమావేశంలో తీర్మానం చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాస్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు యెన్. రెడ్డమ్మ పాల్గొన్నారు.

వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా భూపతి

ప్రజాశక్తి - రామకుప్పం: రామకుప్పం మండలంలోని వీర్నమల పంచాయతీకి చెందిన భూపతి వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితు లయ్యారు. శుక్రవారం విజయవాడలోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా టిడిపి పంచాయతీ అధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశల కృషి చేసిన భూపతిని వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవి ఇవ్వడం పట్ల టిడిపి నేతలు ,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి నరసింహులు, నేతలు ఆంజనేయ రెడ్డి, రామ్మూర్తి, సీతాపతి, చిన్నకృష్ణ, చలపతి, కృష్ణా నాయక్,నందా రెడ్డి ,కామరాజ్ నాయక్, మనోహర్, సుబ్రీ,విజయ్ రెడ్డి, బాలు, వెంకటరమణ ,విశ్వనాథ్, వెంకటాచలం,అవినాష్,మంజునాథ్,ఆదిల్, తదితరులు అభినందనలు తెలిపారు.